www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 62 | మంగళవారం | 24, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥





**విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183


## పట్నంకి ఊరట

- బొంరాస్ పేట కేసులో ముందస్తు బెయిల్
- షరతులతో బెయిల్ ఇచ్చిన హైకోర్టు



**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు

మిగతా 2లో..

## సంధ్యా థియేటర్ ఘటన
## పోలీసుల వైఫల్యం

- అల్లు అర్జున్‌పై ప్రభుత్వం కక్షసాధింపు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే

మిగతా 2లో..

## హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు

- ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు కీలక సూచనలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు

మిగతా 2లో..



## నో డిటెన్షన్ ఎత్తివేత

**కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** నో డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేస్తూ..పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

మిగతా 2లో..



# యువతకు అధిక ప్రాధాన్యం

### ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

- దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు
- యువతను అభినందించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాడేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యాటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు.

## సహనాన్ని కోల్పోయా.. క్షమించండి

- జాతీయ మీడియాకు సిపి సివి ఆనంద్ క్షమాపణలు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన కమిషనర్



**హైదరాబాద్,(వార్తవేదిక సూర్య):** హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. జాతీయ డియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినపుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా మీడియా

మిగతా 2లో..



## పివికి ప్రముఖుల నివాళి

**తెలుగు వాడైనందుకు గర్వకారణమని వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎస్ వేణుగోపాలాచారి, పివి కుటుంబ

మిగతా 2లో..



## అల్లు అర్జున్‌కు నోటీసులు

- నేడు స్టేషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** సినీనటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరంరూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి విచారించే అవకాశముంది.



## పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

- రోజ్‌గార్ మేళాలో నియామక పత్రాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల

మిగతా 2లో..

## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):** ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి



దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా

మిగతా 2లో..



## కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమ అభివృద్ధి

- అందరూ బాగుండాలన్నదే మా విధానం
- థియేటర్ ఘటనలో వివరాలు వెల్లడించిన సిఎం
- ఎవరో రాసిన స్క్రిప్టు చదివిన అల్లు అర్జున్
- సినీ పరిశ్రమపై కాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉండదు
- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** సినీ పరిశ్రమ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఆ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందరూ

మిగతా 2లో..

## సిఎం రేవంత్‌తో సినీ ప్రముఖుల భేటీ!

- తాజా పరిణామాల నేపథ్యంలో పలు అంశాలపై చర్చ
- దిల్ రాజు అమెరికా నుంచి వచ్చాక భేటీ ఖరారు
- నిర్మాత నాగవంశీ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే ఆలోచనలో తెలుగు సినీ ప్రముఖులు ఉన్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక సీఎంను కలుస్తామని చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని నాగవంశీ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకు మహారాజ్' సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ మూవీని నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ విలేకరుల సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



బహుభాషా కోవిదుడు, భారతదేశ మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ లోని సీఎం ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో సీఎంతో కలిసిన చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## సంధ్యా థియేటర్ ఘటన పోలీసుల వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభీష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## పట్నంకి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. కాగా, ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాగా, నవంబర్ 11న కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు సేకరించేందుకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి చేశారంటూ 24 మంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లకు కుట్ర చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్, సురేశ్ అనే మరో వ్యక్తిని సైతం అరెస్టు చేశారు. రైతులు, ఎమ్మెల్యేను చర్లపల్లి, సంగారెడ్డి జైళ్లకు తరలించారు. దీనిపై తెలంగాణ హైకోర్టును మాజీ ఎమ్మెల్యే ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం 24 మంది రైతులతోపాటు పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. డిసెంబర్ 19న ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కాగా, తాజాగా మరో కేసులోనూ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

## సహనాన్ని కోల్పోయా.. క్షమించండి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీపీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా' అని తెలిపారు. మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై తెలంగాణ సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రులు ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు.

ఈ ఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భాజపా నేతలు యత్నిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని.. ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.

## సిఎం రేవంత్‌తో సినీ ప్రముఖుల భేటీ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎంను కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ మూవీ విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అని అడగ్గా.. 'ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ ఆపలేరు. ఈసారి నుంచి ఇంకాస్త జాగ్రత్తలు తీసుకుంటాం. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుంది. ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలేం కదా.. ఒక వేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా? మా పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ఇటీవల జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తాం' అని సమాధానమిచ్చారు. అలాగే, ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది కదా? దానిపై మీ సమాధానం ఏంటి అని అడగ్గా, 'నేను చాలా డబ్బులు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా. మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తాను. ఇండస్ట్రీకి ఏపీ ప్రభుత్వం నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చెబుతూనే ఉన్నారు. అప్పటినుంచి రిలీజ్ అయిన సినిమాలకు కూడా సపోర్ట్ ఇస్తూనే ఉన్నారు' అని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన.. దాని తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో కొత్త సినిమాలకు టికెట్ రేట్లు పెంచేది లేదని, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇవ్వమని తెలంగాణ సర్కారు ప్రకటించడంతో చిత్ర పరిశ్రమ వర్గాలు ఒక్కసారిగా షాకయ్యాయి.

మరో 20 రోజుల్లో సంక్రాంతి సందర్భంగా వరుస సినిమాలు బాక్సాఫీస్‌కు క్యూ కడుతున్నాయి. ఇందులో భారీ బడ్జెట్, అగ్ర కథానాయకుల సినిమాలు ఉండటంతో వాటి వసూళ్లపై తీవ్ర ప్రభావం పడనుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం'లతో పాటు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ నిర్మిస్తున్న 'డాకు మహారాజ్' కూడా సంక్రాంతికే విడుదల కానుంది. 'పుష్ప2'కు ఇచ్చినట్లే వీటికి కూడా ప్రీమియర్ షోలు, టికెట్‌రేట్ల పెంపు ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మొత్తం పరిస్థితులనే మార్చేసింది. సినిమాలకు సంక్రాంతి సీజన్ ఎంతో కీలకం. అగ్ర కథానాయకుడి నుంచి, చిన్న హీరో వరకూ కుదిరితే తమ మూవీని ముగ్గుల పండగకు తీసుకొద్దామని అనుకుంటారు. తెలంగాణ సర్కారు తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో సీఎం రేవంత్‌నే నేరుగా కలిసి, చిత్ర పరిశ్రమకు కలిగే నష్టాన్ని వివరించనున్నట్లు తెలుస్తోంది.

సంక్రాంతి సినిమాల టికెట్ రేట్లు, ఇతర మినహాయింపుల విషయంలో చర్చించనున్నారు. ఇటీవలే నిర్మాత దిల్‌రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవిని ఇచ్చింది. ఆయన్ను తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా నియమించింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన వస్తే కానీ, తదుపరి కార్యాచరణ ఏంటన్నది తెలియదు.

## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.

# నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటా

### పివి వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం

**హనుమకొండ,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్రాన్నితెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఇదిలావుంటే మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి



హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ల గౌరవాన్ని పెంచేలా.. వారికి భవన నిర్మాణ స్థలం అప్పగించాలని అన్నారు.

మత విశ్వాసం ఏసుప్రభువు ఆలోచన విధానమని ప్రేమ, ఆప్యాయతలతో తమ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ వేడుకలు నిర్వహించాలని, ఉల్లంఘనలకు దిగితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఏడాది రాచకొండ పోలీస్ శాఖ 253 డ్రగ్స్ కేసులు నమోదు చేసిందని, 521 నిందితులను అరెస్ట్ చేయడం ద్వారా రూ. 88 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను సీజ్ చేసినట్లు సుధీర్ బాబు వెల్లడించారు. ఇంకా, 30 మందికి జీవిత ఖైదు విధించడం ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ చలామణి నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా, లోక్ అదాలత్ ద్వారా 11 వేలకుపైగా కేసులను పరిష్కరించినట్లు పేర్కొంటూ, ప్రజల భద్రత కోసం పోలీసులు కృషి చేస్తుండటాన్ని ఆయన వివరించారు.

అంతేకాకుండా.. మోహన్ బాబు ఘటనపై స్పందిస్తూ.. మోహన్ బాబు కేసులో దర్యాప్తు పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, మోహన్ బాబు వాళ్ళు టైం అడిగారు ఆ టైం తరువాత అవసరమైన చర్యలు చేపడతామన్నారు సీపీ సుధీర్ బాబు. అవసరమైతే మోహన్ బాబుకు మరోసారి నోటీసులు జారీ చేస్తామని, బౌన్సర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. బౌన్సర్లకు ప్రత్యేక గైలడైన్సును రూపొందిస్తామని, బౌన్సర్లు తోపులాటలు చేసి భయంకరమైన వాతావరణం క్రియేట్ చేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 2024లో మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని చెప్పారు. కమిషనరేట్ పరిధి నేర వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. 'ఈ ఏడాది నమోదైన 33,084 కేసుల్లో 25,143 కేసులు పరిష్కరించాం. 3 షిఫ్టుల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాం. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక కేసులను పరిష్కరించిన కమిషనరేట్‌గా రాచకొండ నిలిచింది. మా పరిధిలో నమోదైన కేసుల్లో 30 మందికి జీవిత ఖైదు శిక్ష పడింది. అందులోనూ అగ్రస్థానంలో నిలిచాం. సంచలనం సృష్టించిన మోటకొండూరు పీఎస్ పరిధిలో 14 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. వివిధ కేసుల్లో 160 మందికి శిక్ష ఖరారైంది. లోక్ అదాలత్‌లో 11,440 కేసులతో పాటు 70,791 పెట్టీ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ ఏడాది డయల్ 100 ద్వారా 2,41,742 ఫిర్యాదులు వచ్చాయి. అన్ని విభాగాల్లో కలిపితే క్రైమ్ రేటు 4? మాత్రమే పెరిగింది. గతేడాదితో పోలిస్తే హత్యకేసుల్లో ఎలాంటి మార్పు లేదు. చోరీ కేసులు 6?, డొమెస్టిక్ వయిలెన్స్ కేసులు 23? తగ్గాయి. రూ.88.25 కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశాం. మొత్తం 521 మంది డ్రగ్ నేరస్థులను అరెస్ట్ చేశాం. ఆ నిందితులపై 165 రౌడీషీట్లు ఓపెన్ చేశాం. ఎన్నికల సందర్భంగా రూ.16 కోట్ల నగదు, మద్యం సీజ్ చేశాం. సైబర్ బాధితులకు రూ.22 కోట్లు రిఫండ్ అయ్యేలా చర్యలు చేపట్టాం అన్నారు. కమిషనరేట్ పరిధిలో హద్దు దాటే బౌన్సర్లపై తీవ్ర చర్యలు ఉంటాయి. భయానక వాతావరణాన్ని సృష్టించడంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

బాగుండాలనే కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాలలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'సినీ పరిశ్రమపై అవగాహన లేని వ్యక్తికి ఛైర్మన్ పదవి ఇస్తే సమస్యలు పరిష్కారం కావేమోనని ఆలోచించి.. పరిశ్రమకు చెందిన ఒక కీలకమైన వ్యక్తికి ఇచ్చాం. దిల్ రాజు అనే వ్యక్తి ఇవాళ ఒక బ్రాండ్ మార్క్ లాంటివారు. ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులు ఎంతో మంది ఉన్నారు. అంజయ్య ప్రభుత్వ హయాంలో సినీ ఇండస్ట్రీని హైదరాబాద్ తీసుకొచ్చే క్రమంలో ఫిల్మ్ నగర్‌లో స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. పద్మాలయ, రామానాయుడు స్టూడియోస్‌కు కూడా ప్రభుత్వం తరఫున స్థలాన్ని కేటాయించాం. ప్రొడ్యూసర్ నుంచి మొదలు పెడితే కింది స్థాయి కార్మికుడి వరకు బాగుండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నటుడు అల్లు అర్జున్‌పై కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనే విషయాన్ని పోలీసులు స్పష్టంగా చెప్పారు. ఇది కేవలం బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే జరిగిందని క్లారిటీగా విజువల్స్‌తో పోలీసులు వివరించారు.

జైలు నుంచి బయటికొచ్చాక అల్లు అర్జున్ చట్టానికి కట్టుబడి ఉంటానని బాధ్యతాయుతమైన పౌరుడిగా మాట్లాడారు. ఈ ఘటనలో ఎవరినీ బాధ్యులను చేయడం లేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారు. థియేటర్ యాజమాన్యం అనుమతి కోసం దరఖాస్తు చేయడం వాస్తవం.. కానీ అనుమతి ఇచ్చారని చెప్పడం అవాస్తవం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన రోజే.. అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారు. ఒక కుటుంబంలో మహిళ చనిపోయింది.. మరో బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు. ఇలాంటి ఘటనలు జరిగితే భవిష్యత్తులో బెనిఫిట్ షోలు ఇతరత్రా రాయితీలకు సంబంధించిన అనుమతులు ఇవ్వబోమని సీఎం తేల్చి చెప్పారు. సామాన్యులకు ఇబ్బంది కలిగే పరిస్థితి వచ్చినప్పుడు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని సీఎం చెప్పారని ఎంపి అన్నారు. అల్లు అర్జున్ కూడా మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సినీపరిశ్రమను ఉద్దేశించి మాట్లాడిన విషయాలపై వివరణ ఇస్తూ సినీ పరిశ్రమకు వివరణ ఇవ్వాల్సింది.

అలా కాకుండా.. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది.. బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు.. అనే విషయాలు మరుసటి రోజు వరకు తెలియదని మీడియా ముందు చెప్పారు. తనపై ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. ఏమాత్రం అవగాహన లేకుండా ఎవరో స్క్రిప్ట్ ఇస్తే చదివారని మండిపడ్డారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని అల్లు అర్జున్ చెప్పి ఉంటే రీల్ స్టార్ నుంచి రియల్ స్టార్ అయ్యే వారని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. హ్యూమిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరి లను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురంధేశ్వరి కనీసం బాధితురాలి కోసం స్పందించ లేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

## నో డిటెన్షన్ ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసింది. దీంతో ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతిలో చదవాల్సిఉంటుంది. విద్యాహక్కు చట్టం- 2019కు చేసిన సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు అందులో తెలుగు రాష్ట్రాలు మినహా, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పటికే 16 రాష్ట్రాలు ఢిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయని సదరు అధికారి పేర్కొన్నారు. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు అధికారి తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్రం డిటెన్షన్ విధానం పై గతంలో రాష్ట్రాల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. ఇక్కడ 'నో డిటెన్షన్ విధానం' కొనసాగుతున్న విషయం తెలిసిందే.



## పివికి ప్రముఖుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు వాణి తదితరులు పివి ఘాట్ వద్ద పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పివి తెలుగు వాడైనందుకు గర్వకారణమని అన్నారు. ఆయన సంస్కరణలు దేశానికి మార్గం చూపాయని అన్నారు. దేశాన్ని క్లిష్ట సమయంలో ఆదుకున్నారని అన్నారు. పివి తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీపీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. దేశంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

## పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

(మొదటి పేజీ తరువాయి)

మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు.

## నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురు

### ముందస్తు బెయిల్ నిరాకరించిన హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్23(వార్త వేదిక సూర్య):** తెలంగాణ హైకోర్టులో ప్రముఖ సినీ నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. విలేకరులపై దాడి కేసులో మోహన్‌బాబుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టు చేయకుండా కోర్టులో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఆరోగ్య సంబంధిత కారణాలతో ఆయన మందస్తు బెయిల్‌ను కోరారు. మోహన్‌బాబుకు గుండె, నరాల సమస్యలు ఉన్నాయని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఆయన దేశంలో ఉన్నారని కోర్టుకు తెలిపారు. మోహన్‌బాబు ఎక్కడకి వెళ్లలేదని.. మనుమరాలు పుట్టిన రోజు వేడుకల కోసం దుబాయి వెళ్లి వచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు తిరుపతిలో ఉంటున్నట్లుగా న్యాయవాది కోర్టుకు చెప్పారు. అయితే, మోహన్‌బాబుకు బెయిల్ ఇవ్వొద్దని ఏపీపీ కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు మోహన్‌బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. దిగువ కోర్టును ఆశ్రయించాలని మోహన్‌బాబుకు కోర్టు సూచించింది. ఇటీవల జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం వద్ద ఆయనకు, పెద్ద కొడుకు విష్ణు, మనోజ్ గొడవలు జరిగిన విషయం తెలిసిందే. అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు దాడి చేశారు. దాంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అరెస్టు చేయకుండా ఆయన కోర్టును ఆశ్రయించగా.. నిరాశే ఎదురైంది.





## టిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించిన

# రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఎల్ బి నగర్, 23డిసెంబర్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం ఉదయం ఎల్.బీ.నగర్ నియోజకవర్గం కొత్తపేట ( గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ స్థలం ) లో 900 కోట్ల రూపాయలతో వ్యయంతో వెయ్యి పడకలతో జీ౦13 గా మొత్తం 14 ఫ్లోర్లలో నిర్మిస్తున్న ఎల్.బీ. నగర్ టిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ స్థితిగతులను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ మంత్రి స్థానిక నాయకులతో కలిసి 900 కోట్ల రూపాయలతో టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులు చేస్తున్న ప్రముఖ కంపెనీ అయిన ఎల్ %ఊ% టీ కంపెనీ నిర్మాణ డిజైన్ లను పరిశీలించి వాటి నాణ్యత గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంలో పలువురు ప్రభుత్వ ఇంజనీర్లు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రామిరెడ్డి, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, శ్రీ ఎస్ వి కృష్ణ ప్రసాద్,వనస్థలిపురం కార్పొరేటర్ శ్రీ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి,గ్యారల శ్రీనివాస్ గౌడ్, దనరాజ్ గౌడ్, కొత్తకుర్మ శివకుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి, శ్రీ బండ సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, మంజులా రెడ్డి, కళ్లెం సుజాత రెడ్డి, బబ్బురి ఆనంద్ గౌడ్, భీమిడి రామకృష్ణారెడ్డి,కందికంటి శ్రీధర్ గౌడ్,పాశం అశోక్ గౌడ్,బుడ్డ సత్యనారాయణ,పన్యాల జైపాల్ రెడ్డి,కత్తుల రాంబాబు,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జోగు రాములు, ఇరిగే రమేష్, జాంగిర్ బాబు గౌడ్, ప్రమీల, గౌరీ, పుష్ప,విజయరంగా, మల్లేష్,తిరుమల రెడ్డి,రామిరెడ్డి, సత్య నారాయణ గౌడ్, మల్లిఖార్జున్, సాయి, తదితరులున్నారు.

# చెరువుల ఆక్రమణలపై హైడ్రా కమీషనర్ ఆగ్రహం

### సంబంధిత శాఖలతో పూర్తిస్థాయి విచారణకు ఆదేశం

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ఓఆర్ఆర్‌కు చేరువుగా ఉన్న పలు చెరువులను సోమవారం హైడ్రా కమీషనర్ ఏ.వి.రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల అక్రమణలపై ప్రజలతో పాటు ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో తనిఖీలు చేపట్టారు. నానక్‌రామ్‌గూడకు చేరువలో ఉన్న తౌతానికుంట, భగీరథమ్మ చెరువు, నార్సింగిలోని నెక్నాంపూర్ చెరువుల అక్రమణలపై కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తౌతానికుంట, భగీరథమ్మ చెరువుల అక్రమణలతో పాటు ఆయా చెరువుల్లోకి వరద నీరు చేరకుండా కాలువలను మళ్లించడం, మూసీ వేయడంపై రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ అధికారులతో క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

చెరువులో మట్టిపోయడంతో పాటు ఆఖరుకు వరద కాలువలను కూడా కనిపించకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. మౌలానా ఆజాద్ నేషనల్



యూనివర్సిటీ ఖాళీ స్థలంలో వర్షపు నీరు వెళ్లే రహదారులు మూసుకుపోవడంతో తమ అపార్ట్‌మెంట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతుందని స్థానికులు వివరించారు. నానక్‌రామ్‌గూడ ప్రధాన రహదారికి ఎగువన ఉన్న తౌతానికుంట చెరువు నీరు దిగువవైపు ఉన్న భగీరథమ్మ చెరువుకు వెళ్లే కాలువ లింకు తెగిందన్నారు. నానక్‌రామ్‌గూడకు ఉన్న ఇరువైపులా వరద నీటి కాలువలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, దుకాణాలను తొలగించాలని అధికారులకు సూచించారు. యూనివర్సిటీ ఖాళీ స్థలంలోంచి వరద నేరుగా తౌతానికుంటకు, తర్వాత భగీరథమ్మ చెరువుకు చేరితే ఈ ఇబ్బంది తొలుగుతుందని స్థానికులు విజ్ఞప్తి చేశారు. చెరువులకు ఆనుకోని ఉన్న స్థలాలు తమవంటూ పలువురు కమీషనర్‌ను కలువగా పూర్తి వివరాలను హైడ్రాకు సమర్పిస్తే క్షుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హైడ్రా కమీషనర్ రంగనాథ్ సూచించారు.

గ్రామీణ మ్యాప్‌లతో పాటు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, సర్వే ఆఫ్ ఇండియా, తెలంగాణ విభాగాలకు చెందిన మ్యాప్‌లతో పూర్తిస్థాయి పరిశీలన జరిపించి వారం రోజులలోపు నివేధిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నార్సింగిలోని మూసీ నది పరివాహక ప్రాంతాన్ని సైతం ఆయన పరిశీలించారు. కొన్ని నిర్మాణసంస్థలు మూసీ నదిలోకిపోసిన మట్టిని తొలగించాలని అధికారులకు సూచించారు. బఫర్ జోన్‌కి మట్టిపోస్తే ఆయా సంస్థలపై చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు.

# ఆరాంఘర్ చౌరస్తాలో ఆటో స్టాండ్ సమస్యకు పరిష్కారం చూపాలి

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ను కోరిన సీఐటీయు నాయకులు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ చౌరస్తాలో సిఐటియు ఆటో స్టాండ్ సమస్యకు పరిష్కారం చూపాలని రంగారెడ్డి జిల్లా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ను కోరారు. ఈ మేరకు రాజేంద్రనగర్ సిఐటియు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రాజు అధ్యక్షతన ఇన్స్పెక్టర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ.. అరాంఘర్ నుంచి మెహదీపట్నం బస్టాప్ రోడ్ లో చాలా సంవత్సరాల నుంచి ఆటో నడుపుకున్నట్లు జీవనం సాగిస్తున్న ఎంతోమంది ఆటో కార్మికులు



నివసిస్తున్నారని అన్నారు.

ఈ మధ్యకాలంలో అరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకొని ఆటోలు ఆపుతున్నారని అన్నారు. దీంతో ఆటోవాలాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పిల్లర్ నెంబర్ 319, 320 మధ్యలో ఖాళీ స్థలం ఉందని అక్కడ ఆటో నిలుపుకునేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. ఈ మేరకు ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందించి ట్రాఫిక్ సమస్య లేకుండా ఆటో కార్మికులందరూ సహకరించాలని వారికి సహకరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు అరాంఘర్ ఆటో యూనియన్ నాయకులు ఇమ్రాన్, శీను, లతీఫ్, రజాక్, భాష, నారాయణ, మూర్తి నాయక్, ఈశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్లో గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### - సిపిఎం ఆధ్వర్యంలో డీసీపీకి వినతి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గంజాయి రోజురోజుకు విస్తరిస్తుందని సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ ఆరోపించారు. సోమవారం సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు జీఎం కురుమయ్య అధ్యక్షతన డిసిపి ని కలిసి గంజాయి సమస్యను వివరించారు. అనంతరం జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్లో రోడ్లపై వైన్ షాపుల ముందు అక్రమంగా పార్కింగ్ చేస్తూ ట్రాఫిక్ అంతరాయానికి కారణమవుతున్నారని అన్నారు. అక్రమ పార్కింగ్‌లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతే కాకుండా సర్కిల్ పరిధిలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉండే బాబుల్ రెడ్డి నగర్, శాస్త్రి పురం, వట్టెపల్లి, పద్మశాలిపురం, కాటేదాన్ ఇండస్ట్రియల్, బుద్వేల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్ కాలనీలలో గంజాయి విక్రయం పెరిగిపోయిందని అన్నారు. ప్రశ్నిస్తే వారిపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయని అన్నారు.

ఇటీవల ఈ విషయంలో అడిగినందుకు ఎర్రబోడలో ఒక కారు యజమానిని దాడి చేసి గాయపరిచినట్లు గుర్తు చేశారు. దీనితోపాటు హెయిర్ కటింగ్ షాప్ లో ప్రశ్నిస్తే వారిపై దాడి




చేసినట్లు తెలిపారు.

ఈ మేరకు పోలీసులు గంజాయి విక్రయాలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, పటిష్ట గస్తీని పెంచి గంజాయి కోరలు పీకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జంగయ్య, స్వామి, మన్యం, యాదగిరి, వెంకటయ్య, శాంతి, కిరణ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు కేసులో ఉన్న భూమిలో పనులను నిలిపి వేసిన మణికొండ మున్సిపల్ అధికారులు...

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** కోర్టు కేసులో ఉన్న భూమిలో కొందరు వ్యక్తులు చదును చేసే పనులు చేపడుతుండడంతో మణికొండ మున్సిపాలిటీ అధికారులు సోమవారం పనులను నిలిపి



వేయించారు. 6024 గజాల భూమిలో ఉన్న స్థలంపై కోర్టులో కేసు నడుస్తుంది. శనివారం నుంచి ఇందులో పనులు చేపడుతుండడంతో కాలనీ అధ్యక్షుడు డాక్టర్ పి.అవినాష్ ఆధ్వ ర్యంలో మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారి అంకిత్ నేతృత్వంలో స్థలం వద్దకు వచ్చి పనులను నిలిపి వేయించారు. ఈ స్థలంలో ఎవరు కూడా పనులు చేపట్టవద్దని ఆదేశించారు. కాదని పనులు చేస్తే చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** తుమ్మలూరు గేటు నుండి మహేశ్వరం వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం,మహేశ్వరం మండలంలో తుమ్మలూరు గేటు నుండి మహేశ్వరం వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులను గత ప్రభుత్వం ద్వారా సుమారు 14 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఎన్నికల కంటే ముందే రోడ్డు విస్తరణ పనులను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరు వాత అనివార్యకారనాల వల్ల విస్తరణ పనులు పూర్తిగా అటకెక్కడంతో తుమ్మతురు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నరని తెలిసి సబితా ఇంద్రారెడ్డి, గరే చొరవ తీసుకొని అధికారులను కాంట్రాక్టర్లను వత్తిడి చేయడంతో 8 నెలలక్రితం కొంత మేర దాదాపు 30% పనులు చెయ్యడం జరిగింది. సంవత్సరాలు గడుస్తున్నా మిగితా 70%



పనులు ఇప్పటికి మొదలు పెట్టక పోవడంతో ఈరోజు రోడ్డు పనులను ఎంతవరకు జరిగింది పరిశీలించి ఆర్ అండ్ బి రోడ్డు కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షలో త్వరగా పనులు పూర్తిచేయాలని గట్టిగా చెప్పారు,అలాగే రోడ్డు ఎత్తు పెరగడంతో మోహబ్బాత్ నగర్ కు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారిందని అక్కడ 60 ఫీట్ల దూరంనుండి ర్యాంపు తీసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,సానుకూలంగా స్పందించిన ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లు వారంలో పనులు మొదలు పెడతామని త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు,

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి కృషి

### సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ వెల్లడించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం మూడు ఫిర్యాదులు అందాయని అన్నారు. అందులో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, టాక్స్ లకు సంబంధించిన ఫిర్యాదులు అందినట్లు వివరించారు. ఈ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.

# బస్తీ దావకానకు సుస్తీ

- మందులు లేని కారణంగా వైద్య సేవలు నిలిపివేసిన అధికారులు
- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆప్కో కాలనీ, ఆదర్శ కాలనీలలో నిరుపయోగంగా బస్తీ దవాఖాన

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆప్కో కాలనీ, ఆదర్శ కాలనీ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలు నిరుపయోగంగా మారాయి. మందులు లేవు అనే కారణంతో వైద్య సేవలను నిలిపివేశారు. దీంతో వైద్యం చేయించుకునేందుకు ప్రజలు, రోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రజలు ఆర్థిక సోమత లేక ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించలేక, బస్తీ దవాఖానాలను




ఆశ్రయిస్తుంటారు, కానీ బస్తీ దవాఖానాలు సైతం మూసివేస్తే ఎక్కడికి వెళ్లాలంటూ రోగులు ఆందోళన చెందుతున్నారు.

మందులు లేని కారణం చూపుతూ ఎన్ని రోజులు బస్తీ దవాఖానను మూసివేస్తారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు గంటల తరబడి రోగులు దవాఖాన వద్ద పడికాపులు కాస్తూ ఎదురుచూస్తున్నా పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యులు సకాలంలో అందుబాటులో లేక వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ చొరవ

### - సీతారాం దూళిపాల

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తుందని మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం



దూళిపాల అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ రోడ్ నెంబర్ 2లో నెలకొన్న సమస్యలను ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా తెలుసుకున్నారు. దీంతోపాటు రోడ్ నెంబర్ 3, 5 లలో విద్యుత్ పోల్స్ ఆక్రమణకు గురైనట్లు ప్రజాభిప్రాయం సేకరణలో గుర్తించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ను ను కలిసి వివరించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాల మాట్లాడుతూ.. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కమీషనర్ను కోరామన్నారు. అయితే పోలీసును ఆక్రమించడం సరైంది కాదని, వెంటనే చర్యలు తీసుకొని పోల్స్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దీంతో పాటు పార్కు స్థలం 1100 గజాలు ఉంటే 600 గజాలకి పరిమితమైందని, ఈ సమస్యకు శాస్త పరిష్కారం చూపి పార్కును కాపాడాలని కోరామన్నారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంభగల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, గుట్టమీది రాఘవేందర్, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, మల్యాద్రి నాయుడు, సుమన్, సుమ నళిని, అనూష, ప్రవీణ్, శ్రీకాంత్, జయరాం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతే రాజు ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు

**మహేశ్వరం వార్త వేదిక సూర్య:**

మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ చైతన్య టెక్నో హైస్కూల్లో అంతర్జాతీయ రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సతీష్, రైతులను సన్మానించారు, ఈ సందర్భంగా ఏజీఎం సతీష్, మాట్లాడుతూ, రైతు విలువను వారి కష్టాలను గుర్తు చేస్తూ రైతు దేశానికి వెన్నుముక అని, రైతులను అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతు వేషధారణలతో చక్కటి ప్రదర్శన కనబరిచారు, విద్యార్థులను రైతులు అభినందించారు, విద్యార్థులకు వ్యవసాయ రంగంపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వర్ణ కంటి ఆనందం, రైతులు స్వర్ణ గంటి సంజీవ, బంగారుగళ్ల లాజర్, బాదురుగూడా మహేందర్,యాదయ్య యాదవ్,శ్రీశైలం, ఇబ్రహీం శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎంసతీష్, ,ఆర్ ఐ రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్, కోఆర్డినేటర్ జితేందర్, ఏవో ప్రమోద్, డిన్ శ్రీనివాస్, నిర్మల, పిటి యాదగిరి , ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు,







# కాటేపల్లి బ్రిడ్జి వద్ద నిలిచిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలి : బిఎస్పీ

- బిఎస్పీ ఆధ్వర్యంలో బ్రిడ్జి వద్ద ధర్నా
- మండల కేంద్రానికి అన్ని గ్రామాల నుండి రవాణ సౌకర్యం కల్పించాలి
- కొండాపురం నాంచారిపేట గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలి
- నాంచారిపేటలో నిలిచిపోయిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులు ప్రారంభించాలి
- రోడ్డు పనులు పూర్తి చేసి మండల సమస్యలు పరిష్కరించకపోతే బిఎస్పీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం
- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి గంధమల్ల లింగస్వామి

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండల పరిధిలోని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిపై కాటేపల్లి బ్రిడ్జి వద్ద నిలిచిపోయిన రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని బీఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ గంధమల్ల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బ్రిడ్జి వద్ద బీఎస్పీ శ్రేణులతో కలిసి ఆదివారం ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మారిన పనులు పరిపాలన మాత్రం మారలేదని అన్నారు. కాటపల్లి నుండి రాయిపల్లి వరకు రోడ్డు పనులు గత ప్రభుత్వంలో మొదలవ్వగా వాటిని దాదాపుగా పూర్తి చేయడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి 10 ఏండ్లు పట్టిందని హా ప్రభుత్వంలో వదిలేసిన కొంత మేర బ్రిడ్జి నిర్మాణం, రోడ్డు పనులు పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి సంవత్సరం గడిచిన కూడా సోయే లేదనీ గుర్తూ చేసారు. బ్రిడ్జి వద్ద కంకర రోడ్డులో ప్రయాణించాలి అంటే వాహనాదారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, కంకర మట్టి రోడ్డుపై లేచే దుమ్ముతో వాహనదారులకు కంటి వ్యాధులు,శ్వాసకోశ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని లేకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించారు.

అలాగే నాంఛారిపేట గ్రామంలో శంకుస్థాపన చేసి ఆపిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులు వెంటనే ప్రారంభించాలని, కొండాపురం కాల్వపల్లి గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని,మండల కేంద్రం నుండి అన్ని గ్రామాలకు రవాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి ఆడెపు ఉపేందర్ ,కాటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ప్రవీన్,ప్రసాద్, శివ, దుర్గ ప్రసాద్, మహేష్ ,మణి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## - కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 55 అర్జీలను స్వీకరించారు.

సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 36,జిల్లా పంచాయితీ శాఖ 6, హౌసింగ్ 5, జిల్లా సంక్షేమ శాఖ 3, మున్సిపాలిటీ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2, ఫుడ్ సేఫ్టీ 1 వచ్చాయి.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లడుతూ స్టేట్ ప్రజావాణిలో మన జిల్లాకి సంబంధిచిన దరఖాస్తులను కూడా పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ కోరారు. శాఖల వారీగా పూర్తి స్థాయిలో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి స్థాయి లో ప్రతేక్య శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభ రాణి , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలి : అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.

సోమవారం రోజు కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా నిబంధనలకు అనుగుణంగా ప్రదేశాలు ఉండేలా చూడాలన్నారు. రహదారి పక్కన చెత్తను పడేయకుండా




చూడాలని, అవి ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉండవని చెప్పారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ శోభారాణి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

## తప్పులు చేస్తే చర్యలు తప్పవు కలెక్టర్ హెచ్చరిక

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** మెనూ ప్రకారం,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహరం అందించాలని , లేనిచో చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు.

సోమవారం రోజు భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు వండే విషయంలో పరిశుభ్రత పాటించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సరిపడా పప్పు, కూరగాయలు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెడ్ మాస్టర్, పాఠశాల ఫుడ్ కమిటీ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు వారికి సరిపడా వండుతున్నారా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన



కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. బియ్యం మంచిగా వస్తున్నాయా అన్నం సన్నగా అయితుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో ఎలుకలు తిరగకుండా బోన్లు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో రోజు తనిఖీలు జరుగుతూనే ఉంటాయన్నారు. బిల్లులు పెండింగ్ ఉన్నవని హెడ్మాస్టర్ తెలుపగా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యాశాఖ అధికారితో మాట్లాడి పెండింగ్ లో ఉన్న బిల్లులు వేగవంతం



చేయాలన్నారు.

విద్యార్థితో కలెక్టర్ కొద్దిసేపు ముచ్చటించి మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. విద్యార్థులకు ఇంగ్లీషులో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అండాలు తదితరులు పాల్గొన్నారు .

# రేవనపల్లి పద్మశాలి మహాజన సంఘం నూతన అధ్యక్షుడిగా నోముల రఘు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య)** . మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి పద్మశాలి మహాజన సంఘం నూతన అధ్యక్షుడిగా నోముల రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . సోమవారం స్థానిక రమాదేవి ఫంక్షన్ హాల్ లో రేవనపల్లి పద్మశాలి మహాజన సంఘం 30 సర్వసభ్య సమావేశం నిర్వహించారు . పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు , పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, టై అండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ ఎంపిటిసి కైరకొండ సత్యనారాయణ , సమక్షంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కమిటీలో నూతన ఉపాధ్యక్షులుగా గుర్రం లక్ష్మీనారాయణ , గుండు రాజు , ప్రధాన కార్యదర్శిగా కొంగరి వెంకటేశం , సహాయ కార్యదర్శిగా చిలువేరు శంకర్ దాస్ , కోశాధికారిగా వనం వెంకటేశం , తదితరులు ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుండు మధు ,దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ , నాయకులు కొంగరి జంగయ్య , కర్నాటి పాం డు , సురపల్లి యాదగిరి , గుర్రం చంద్రయ్య , వనం నరసింహా , తదితరులు పాల్గొన్నారు .








# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**సంస్థాన్ నారాయణపురం వార్తావేదిక సూర్య న్యూస్** రాచకొండలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారల 5వ వార్షిక కళ్యానోత్సవం 26 వ తేది గురు వారం నాడు అంగరంగ వైభవంగా జరగనున్నదని, రాచప్ప సమితి ప్రధానకార్యదర్శి. సూరే పల్లి వెంకటేష్, ప్రధాన సలహా దారులు కడారు అంజిరెడ్డి సోమవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 660 సం, ల క్రితం రేచర్ల పద్మ వంశీయ రాజైన మూడవ సింగ భూపాలుడు పరిపాలించిన క్రమం లో ఈ గుడి నిర్మితమైందని, భూపతి గుడి గా, శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి ఆనవాళ్ళతో ఈ గుడి రాచప్ప సమితి, దాత ల సహకారం తో పునః నిర్మాణం జరిగిందని వారు పేర్కొంటూ వేలమంది భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారాలను దర్శించుకున్నారని తెలిపారు, వచ్చే భక్తులకు త్రాగు నీరు, అన్న ప్రసాద వితరణ ఏ లాంటి అసౌకర్యం కల్గకుండా విస్తృత ఏర్పాట్లు సదుపాయాలు కల్పించడం జరుగుతుందని వారు వివరిస్తూ, రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ

**సంస్థాన్ నారాయణపూరం (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో మొగుదాల గాలయ్య ఇంటి నుండి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వరకు సిసి రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లికాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి.నరసింహ. అనంతరం మాట్లాడుతూ ఈ రోడ్డు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న ఈ రోడ్డు మునుగోడు ఎమ్మెల్యే



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈరోజు మోక్షం కలిగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ ఈ కార్యక్రమంలో బల్గూరి శివ, మొగుదాల యాదగిరి గౌడ్,ఉష్కాగుల సాయిబాబా, బద్దుల యాదగిరి యాదవ్, అబ్బనగొని వంశీ యాదవ్, ఉష్కాగుల గిరి గౌడ్, కడారి రమేష్ యాదవ్,దవుల నరసింహ,ఉష్కాగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఆదినారాయణ 26వ వర్ధంతి

**గుండాల, డిసెంబర్ 27 వార్తవేదిక సూర్య :** ముద్దుబిడ్డ, అమరజీవి ఆదినారాయణ వర్ధంతి, ఈ రోజున అనగా సోమవారం నాడు కుటుంబ సమేతంగా 26వ వర్ధంతి పూజారి సరబోజు వెంకటేశ్వర చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వెంకటేశ్వర చారి మాట్లాడుతు కుటుంబ త్యాగాలను గుర్తు చేశారు. వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం సందర్భంగా వారి స్వగృహము నందు చిత్రపటానికి నివాళులు అర్పించి. వారి అకాల మరణం తిరనిలోటు అని ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము అని కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటూ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ,ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా గోసంగి పరమేశ్వర్

**యాదాద్రి భువనగిరి/మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండల కేంద్రంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో 23 మందితో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆడేపు ఇస్తారి, అధ్యక్షుడిగా గోసంగి పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు మారబోయిన అశోక్, కాసగళ్ల రవి, ప్రధాన



కార్యదర్శి బోగారం వీరస్వామి, సహాయక కార్యదర్శి గంధం వల్ల నరసింహ, పల్లె మనమ్మ, కోశాధికారి బొట్ల గణేష్, కందుల సుదర్శన్, కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బొట్ల అరుణ గిరిబోయిన పెద్దలు అంజయ్య సర్వయ్య యాదయ్య కిష్టయ్య శంకరయ్య లక్ష్మీ నరసయ్య తిరుమలమ్మ విట్టల్ సైదా తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఆర్థిక సాయం అందజేసిన అయిటీపాముల రవి

**రామన్నపేట, డిసెంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల కేంద్రంలో మాదిరే మల్లెపల్లి లో ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన గొల్ల నరసయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఐటిపాముల రవి వారి కుటుంబాన్ని పరామర్శించీ రూ.6000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్,రాపోలు శ్రీను, పల్లెర్ల రామచంద్రయ్య, పల్లెర్ల పెంటయ్య, గొల్ల ఉప్పల్లయ్య, గొల్ల గణేష్, శంకరయ్య తదితరాలు పాల్గొన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి

**-బీఎస్పీ జిల్లా ఇన్చార్జి గంధమల్ల లింగస్వామి**



**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కేంద్ర మంత్రి అమిత్ షా నిండు సభలో అవమాన పరిచినందున వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్చార్జి గంధమల్ల లింగస్వామి అన్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల, వారు రాసిన రాజ్యాంగం పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా వెంటనే జాతికి క్షమాపణ చెప్పాలని అన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పకపోతే బి జే పి నేతలు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని లింగస్వామి అన్నారు.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మూటకొండూర్ మండల కేంద్రంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో



కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బి.ఆర్ .ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని పౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, ఈ కార్యక్రమంలో మోట కొండూరు అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు భాస్కరుని రఘునాథరాజు ,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23,(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రానికి చెందిన పిట్ట నిరంజన్ రెడ్డి (60) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు . ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆసుపత్రిలో చికిత్స పొంది అనారోగ్యంతో ఇంటికి వచ్చారు .మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు . నిరంజన్ రెడ్డి మృతి పట్ల పలువురు నాయకులు,ప్రగాఢ సంతాపం తెలిపారు .

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు ఘన నివాళులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 23,(వార్త వేదిక సూర్య):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో పివి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు, మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఇవి ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చి దేశం మారుతికంగా బలోపేతం కావడానికి ఎంతో కృషి



చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈరోజు దేశం ఆర్థికంగా నిలదుక్కుకొని ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందంటే టీవీ తీసుకొచ్చిన ఆర్థిక వరపైన సంస్కరణలేనని పేర్కొన్నారు. 17 భాషలు మాట్లాడే వ్యక్తి దేశ ఆర్థిక సంస్కరాలు రాజనీతి జ్ఞానుడు తెలంగాణ ముద్దుబిడ్డ మన మాజీ ప్రధాని పివి నరసింహారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్, చిన్నగాని బలరాం, కూర శివ, శ్రీశైలం మరియు సీనియర్ సిటిజన్స్ ఎం బలేశ్వర్, కృష్ణమూర్తి, మల్లయ్య, బానోత్ దేవా, కృష్ణారెడ్డి, నక్క పాండు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు**



**మోటకొండూర్ఏ (వార్తా వేధిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి అని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు.

ఆదివారం మూటకొండూరు మండల మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల జనరల్ బాడీ సమావేశం బోగారం వీరస్వామి బొట్ల గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కొల్లూరి ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ... జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్మికుల బకాయి వేతనాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పటికీ గ్రామ పంచాయతీలలో కార్మికులకు అందలేదని ఆరు ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను అందించాలని వేతనాలు సరైన సమయంలో అందక కుటుంబాల పోషణ భారమై అప్పులు చేసి బ్రతకాల్సిన పరిస్థితి వస్తుందని, బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో కనీస వేతనం మీద తీర్మానం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆడేపు ఇస్తారి, గోసంగి పరమేశ్వర్, మారబోయిన అశోక్ కాసగళ్ల రవి బోగారం వీరస్వామి కార్యదర్శి గంధం వల్ల నరసింహ పల్లె మనమ్మ బొట్ల గణేష్ కందుల సుదర్శన్ బొట్ల అరుణ గిరిబోయిన పెద్దలు అంజయ్య సర్వయ్య యాదయ్య కిష్టయ్య శంకరయ్య లక్ష్మీ నరసయ్య తిరుమలమ్మ విట్టల్ సైదా తదితరులు పాల్గొన్నారు.



## 30న నల్లగొండలో జరగబోవు సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఈనెల 26 మండల కేంద్రంలో బైక్ ర్యాలీ**

**ముత్తిరెడ్డిగూడెంలో సిపిఐ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ అనంతరం సమావేశం**

**జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య ప్రతినిధి:** ఈనెల 30న నల్లగొండలో జరగబోవు సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఐ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈనెల 30న నల్లగొండలో సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అంతకుముందు మోటకొండూరు మండల కేంద్రంలో ఈనెల 26న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల వ్యాప్తంగా ఉన్న సిపిఐ అన్ని గ్రామ శాఖల నాయ కులు యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, గ్రామ శాఖ కార్యదర్శి పసుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర హోం శాఖ మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**సంస్థాన్ నారాయణపూరం, (వార్తా వేదిక సూర్య):** మండలంలోని శేరిగూడెం కొత్తగూడెం. గ్రామాలలో సిపిఎం వ్యవసాయ కార్మి క సంఘం రైతు సంఘం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలపై దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత దేశంలో అట్టడుగు వర్గాలకు మరియు పేద మధ్యతరగతి వర్గాలకు సమాన న్యాయం జరగాలని అవినీతి ఉండకూడదు అని దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశం క్రమ పద్ధతిలో నడవడం కోసం బిఆర్ అంబేద్కర్ నాయకత్వన భారత రాజ్యాంగాన్ని రచించారు అట్టి ఫలితమే ఈరోజు హరిజన గిరిజన లేదా పేద బలహీన వర్గాలకు కనీస రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నది.

కానీ ఈరోజు బిజెపి ప్రభుత్వం దేశంలో పెట్టుబడిదారులను అధిక సంపన్నులుగా చేస్తూ ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వకుండా దేశంలో జిఎస్టి తీసుకొచ్చి పేద మధ్యతరగతి ప్రజల మీద అధిక పన్నులు వేసి వారిపై అనేక భారాలు మోపుతున్నారు ముఖ్యంగా దేశంలో పెట్టుబడి దారులకు సబ్సిడీలు ఇస్తూ పేదలపై భారాలు మోపుతున్నది భవిష్యత్తులో పెట్టుబడిదారి దేశంగా మార్చడానికి బిజెపి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నది దీనివలన దేశంలో ఇచ్చిన ఏర్పడి పెట్టు బడి దారి చేతిలోకి వెళ్ళటానికి దేశంలో ఉన్న అనేక సంస్థలని పబ్లిక్ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ పెట్టబడుదారులకు దేశాన్ని అప్పజెప్పడానికి కుట్ర చేస్తున్నది అందుకనే దేశంలోని ప్రజలు మేధావులు ప్రజాతంత్ర వాదులు యువకులు ఆలోచన చేయాలని బిజెపి చేసిన కుట్రలను తిప్పి కొట్టాలని అట్లాగే అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెనకకు తీసుకొని మంత్రి రాజీనామా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి. సిపిఎం సీనియర్ నాయకులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు ఈద శంకరయ్య సరిపల్లి సత్య నారాయణ శేషయ్య సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్తల బిక్షం. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గుంటో జు. సుదర్శన్ చారి. తుమ్మల శ్రీనివాస్ రెడ్డి. దోనూరు నారాయణరెడ్డి కర్తల సత్తయ్య ఎలిమినేటి బసవారెడ్డి. నర్సిరెడ్డి సుర్కంటి సత్తిరెడ్డి ఎలిమినేటి యాదిరెడ్డి సింగం నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## వివేకానంద స్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవం

**రామన్నపేట డిసెంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానందా డివైన్ మోడల్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉపన్యాసాలతో, వారి సృజనాత్మకత ఉట్టిపడేలా గణిత ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ పిల్లలు ఇలాంటి ప్రదర్శనలు చేయడం ద్వారా, గణిత దినోత్సవం నిర్వహించడం ద్వారా పిల్లలలో ఉన్న సృజనాత్మకత నైపుణ్యాన్ని వెలికి తీయడమే కాకుండా, గణితం పట్ల ఉన్న భయం పోగొట్టి వారి నిత్యజీవితంలో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అస్మ, మల్లేష్ , సునీత, విద్యా సాగర్, పావని,నాగరాజు, ముత్యాలు, వెంకట్ కాంబ్లి,మహేష్,విజయ, సుధారాణి, అనిత,శాంతి,మమత, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పల్లె దవఖానలో డాక్టర్‌ను నియమించాలని వినతి

**రామన్నపేట:డిసెంబర్ 23( వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి



సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకచారి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో డాక్టర్ లేక రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి, డిఎంహెచ్వో దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వారు స్పందించి డాక్టర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఒగ్గు కళాకారుడు మృతి



**భూధాన్ పోచంపల్లి, (వార్త వేదిక సూర్య):** మండలంలోని దంతూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జమ్ము శ్రీశైలం (70) ఒగ్గు కళాకారుడు అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం మృతి చెందాడు. గత 3 సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతున్నాడు . మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు కలరు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు .

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం సర్వే చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

**సంస్థాన్ నారాయణపురం (వార్తా వేదిక సూర్య న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్న సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ అధికారులు ఇంటింటికి తిరుగుతూ మండల కేంద్రంలోని గుండ్ల మిట్ట కాలనీలో గ్రామపంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్ నేతృత్వంలో వివిధ సంస్థల ఉద్యోగులు సర్వే నిర్వహిస్తున్నారు. గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి కలుసుకుంటూ వారి యొక్క వివరాలను సేకరిస్తూ ఖాళీ స్థలం మరియు శిథిల వ్యవస్థలో ఉన్న స్థలాలలో ఇండ్లను నిర్మిస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తుందని తెలుస్తుంది. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా సర్వేలో భాగంగా లబ్ధిదారులకు అందే విధంగా అన్ని వర్గాల ప్రజలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో



ఉంటుందని భావిస్తున్నట్లు తెలుస్తుంది ఈ సర్వేలో వివిధ శాఖ ఉద్యోగులు రాచకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిరాం రెడ్డి. పల్లగట్టు తండా కార్యదర్శి గంగారాములు. నారాయణపురం సిబ్బంది వద్దేపల్లి వంశీ. . ఏర్పుల సైదులు మహిళా సంఘం బుక్ కీపర్లు పార్వతి ఏరోళ్ల గాలయ్య తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దేవరకొండ డిసెంబర్ 23 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** నాంపల్లి మండల పరిధిలోని కేతపల్లి గ్రామ శివారులో సోమవారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లేపల్లి మండలం కొత్త బావి గ్రామానికి చెందిన పిల్లి రామలింగం తండ్రి బుచ్చయ్య వయసు 28 అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాప 3 సంవత్సరాలు బాబు 1 సంవత్సరం



దామెర గ్రామంలో ఒక కార్యంలో పాల్గొని తిరిగి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మల్లేపల్లి వైపు నుండి నాంపల్లి వైపు వస్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న బైక్ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది ట్రాక్టర్ కు ఒకటే లైటు ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది

# సంజీవిని స్కూల్లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**దేవరకొండ డిసెంబర్ 23 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి మండల పరిధిలోనీ చిన్న అడిచర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సంజీవిని స్కూల్లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు, విద్యార్థులు డాన్స్ ప్రోగ్రాములు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు, క్రీస్తు యొక్క



పుట్టుకను గొప్పతనాన్ని వివరిస్తూ చేసిన ప్రదర్శన అందరినీ ఆకర్షణీయంగా ఆకట్టుకుంది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఫాదర్ ప్రభాకర్ గారు సోలిడార్ ట్రస్టు మేనేజర్ భాస్కర్ ప్రిన్సిపల్ ఫాదర్ రాజా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా శాంటా క్లాస్ వచ్చి చిన్నారులకు బహుమతులు మిఠాయిలు అందజేశాడు.

# స్వామి శ్రద్ధానంద ఆదర్శప్రాయులు

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 23(వార్తా వేదిక సూర్య):**
స్వామి శ్రద్ధానంద ఆదర్శప్రాయులని ఆయన విద్యావేత్తగా, ఆర్య సమాజ్ కార్యకర్తగా ప్రసిద్ధి గాంచిన గొప్ప వ్యక్తి అని ఉమ్మడి రాష్ట్రాల ఆర్య ఆర్య ప్రతినిధి సభ మంత్రి హరికిషన్ వేదాలంకర్ అన్నారు. సోమవారం ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ హై స్కూల్ లో



స్వామి శ్రద్ధానంద 98వ బలిదాన దినోత్సవం సందర్భంగా యజ్ఞం నిర్వహించి శ్రద్ధానంద స్వామి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్లో గురుకులాలను స్థాపించారనీ, స్త్రీలకు విద్య బోధించడంలో కీలక పాత్ర పోషించి శ్రద్ధానంద స్వామి దయానంద సరస్వతి ఉపన్యాసానికి ప్రభావితులై సామాజిక సంస్కరణ ఉద్యమంలో ముఖ్యపాత్రను పోషించారని అన్నారు. సరస్వతి బోధనలను ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి అని కొనియాడారు.

సామాజిక కార్యకర్త స్వాతంత్ర సమరయోధుడు ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలబడిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ అధ్యక్షుడు బోయపల్లి కృష్ణారెడ్డి, కార్యదర్శి గోపాల్ రెడ్డి కార్యవర్గ సభ్యులు కోటయ్య, లక్ష్మీ నర్సు, షాపల్లిరవి ప్రసాద్ రావు, వేద మిత్ర, పాఠశాల కరస్పాండెంట్ నాగేందర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 23 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం లోని చింతపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 108 అబులెన్స్ వాహనాన్ని సోమవారం నాడు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,108 అబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని వైద్య అధికారులు శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర సేవలందించేందుకు కొత్త 108 వాహనాలను విడుదల చేశారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,వైస్ ఎంపీపీ యాది గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు




నాగభూషణం,జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, PACs చైర్మన్ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీలు వెంకట్ నర్సింహా రెడ్డి,కాసారపు శ్రీను,నర్సింహా, మాజి కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, జహంగీర్,మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి,గుండ్ల పల్లి నర్సింహా రెడ్డి, పుల్సింగ్,పురుషోత్తం రెడ్డి,రాములు, కోశాధికారి కొండల్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,కట్ట మహేష్ ,దాసరి రాజు, భైకం రాములు,మెండ వెంకటయ్య,శేఖర్,గోవింద్ రవి,తదితరులు పాల్గొన్నారు.





# రైతు దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 23 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని రైతు దినోత్సవానికి పురస్కరించుకొని నేడు చందంపేట మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ సమస్యలపై భూభారతి చట్ట 2024 రూపకర్త సునీల్ గారు మరియు లచ్చిరెడ్డి గార్లతో కలిసి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న రైతుల భూమి సమస్యల గురించి రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి %దీ% బ్లాక్ లో ఉన్న భూములను పట్టాలు చేయిస్తాను.

గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ధరణి పోర్టల్ కారణంగా అత్యంత రహస్యంగా ఉండాల్సిన తెలంగాణలోని రైతులకు సంబంధించిన భూ రికార్డులతో పాటు సమస్త సమాచారం దేశం ఎల్లలు దాటిపోయిందని అన్నారు.

ధరణి పోర్టల్ ద్వారా 2020 నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి లావాదేవీకి సంబంధించి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్, టెలిఫోన్ నంబర్తో సహా అన్ని వివరాలు కళ్లకు కట్టినట్టుగా పరాయిల చేతుల్లోకి వెళ్లాయని చెప్పారు.

తెలంగాణ భూభారతి (భూమిపై హక్కుల రికార్డు) చట్టం - 2024 చేయడానికి తలెత్తిన పరిస్థితులను కూలంకుషంగా వివరించారు.

ఈ భూభారతి కొత్త చట్టం ప్రవేశపెట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో యాజమాన్యపు హక్కులున్న ఒక కోటి 52 లక్షల ఎకరాల భూములకు సంబంధించిన వివరాలను భద్రపరచడమే కాకుండా అర్హులైన ప్రతి భూ యజమాని హక్కులను కాపాడటానికి చట్టాన్ని సమర్థవంతంగా పూర్తి స్థాయి ఉపయోగపడే చట్టాన్ని తీసుకొచ్చిందని విశ్వాసం కల్పించాం అన్నారు.

ఆన్లైన్లో ఏదైనా నిర్వహిస్తే మనకు సంబంధించిన డేటా ఆ పోర్టల్ నిర్వహిస్తున్న వ్యక్తి కూడా తెలుసుకోలేనంత రహస్యంగా డేటా అంతా ఎన్క్రిప్ట్ అయి ఉండాలి. కానీ ధరణి పోర్టల్ కారణంగా రెవెన్యూకు సంబంధించిన సమస్త సమాచారం దేశ సరిహద్దులు దాటి ఇతర దేశాల్లో అందులోనూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న విదేశాల్లో ఉన్న వారి చేతుల్లోకి వెళ్లింది అని అన్నారు.

ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుంటే ఆ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసి, తెలంగాణ ప్రజలకు ద్రోహం, మోసం చేసి సంపూర్ణ సమాచారం క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న కంపెనీల చేతుల్లోకి బదిలీ అయింది అన్నారు.

మన దేశానికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తున్న నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (NIC) వ్యవస్థ ఉన్నప్పటికీ, కాదని మన దేశానికి ఏమాత్రం సంబంధం లేని కంపెనీల చేతుల్లో సమస్త సమాచారం పెట్టారు అని అన్నారు.

సమగ్ర భూ రికార్డుల నిర్వహణకు ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ %-% ధరణి ముందుగా %ఐవతీఘజఞా, ×ాడఖీూ% అనే కంపెనీలకు అప్పగించినప్పటి అక్కడి నుంచి ఒక్కొక్కటిగా మారుతూ విదేశీ కంపెనీలకు చేతుల్లోకి మారింది అన్నారు.

టెరాసిస్ అనే కంపెనీ నుంచి మొదలై ఐఎల్ఎఫ్ఎస్ అక్కడి నుంచి ఫిలిప్పీన్స్కు చెందిన %ఖీఝశ్రీఎశీఙ ూ+% కి ఎలా వెళ్లింది. తిరిగి అక్కడి నుంచి %ఖీఝశ్రీఎశీఙ ×అజవర్ఎవతం% కు ఎలా చేతులు మారింది అని అన్నారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి వ్యవహారాలను పరిశీలిస్తే ప్రభుత్వ భూములు, దేవాలయాల భూములు, భూదాన్ భూములు, లేదా ప్రైవేటు భూముల యజమానుల పేర్లు మార్చడం కావొచ్చు, జరిగిన దురాగతాలు, దుర్మార్గాలు అనేకం జరిగాయి.

ధరణి ఇంప్లిమెంట్ ఏజెన్సీగా ఉన్న ఫాల్కన్ ఇన్వెస్ట్మెంట్స్ లేదా టెరాసిస్ సంస్థ తరఫున ప్రతినిధిగా ఉన్నవ్యక్తి తనకు నచ్చిన విధంగా,ఇప్పుడు వాళ్లు అనుకుంటే కూర్చున్న చోటే మొత్తం సమాచారం తీసుకోవచ్చు అన్నారు.

రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేశారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన పాల్పడిన వ్యక్తుల చేతుల్లోకి సమాచారం వెళ్లింది. దీన్ని ఎలా సవరించి, ఎలా బాగుచేయాలని ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తోంది.

లక్షలాది మంది చేసుకున్న రిజిస్ట్రేషన్లు, డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలు, టెలిఫోన్ నంబర్లు... ఇలా మొత్తం సమాచారం సైబర్ నేరగాళ్ళు మొదలుపెడితే రకరకాల వ్యక్తుల చేతుల్లోకి ఇతర దేశాలకు చేరవేసిన ఆందోళనకర పరిస్థితి అన్నారు.

ఇలాంటి పరిస్థితులను పరిగణలోకి తీసుకునే తమ ప్రభుత్వం స్పష్టమైన ఒక విధానంతో ముందుకు వెళ్లాలని, ఎంతో మందితో సంప్రదింపులు జరిపి, కొన్ని వందల సార్లు సమావేశాలు నిర్వహించి రాత్రీపగలు చర్చించి భూ భారతి 2024 చట్టం రూపొందించాం అన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో తెరవెనుక బాగోతం బయటపడుతుందనే శాసనసభలో భూ భారతిపై చర్చ జరక్కుండా అడ్డుపడుతుతున్నారని వందల ఎకరాల భూదాన్ భూములు చేతులు మారాయని కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి లాంటి వారు ఫిర్యాదు చేసినా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి మార్చారు అన్నారు. అనేక సంక్లిష్టాలతో కూడుకున్నందున అవగాహన చేసుకోవడానికి కొంత సమయం తీసుకున్నాం. కొంచెం ఆలస్యమైనప్పటికీ ధరణి చట్టంతో ఇబ్బంది పడిన బాధల నుంచి విముక్తి కోసం ప్రజలు హర్షించే విధంగా వారి సూచనలకు అనుగుణంగా భూ భారతి చట్టం -2024 తెచ్చాం" అని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు వివరించారు.

లక్షల కోట్లు రూపాయలు అప్పు చేసి కూడా సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేయలేదని దుయ్యబట్టారు.

వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఆయకట్టుకు సాగునీరు ఇవ్వలేకపోయారని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు ఆరోపించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనే ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్ట్ లు ప్రారంభమయ్యాయని తెలిపారు.

బీఆర్ఎస్ మాత్రం నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని చెప్పి.. నీళ్లివ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రులు చేసిన అప్పు కంటే ఒక్క కేసీఆర్ చేసిన అప్పులే అధికమని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు ఆరోపించారు.

బీఆర్ఎస్ పాలకులు చేసిన లక్షల కోట్లు అప్పునకు అసలు, వడ్డీ కలిపి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కట్టాల్సి వస్తోందని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు ఆక్షేపించారు.

గత పాలకుల అడ్డగోలు విధానాల వల్లే ఇప్పుడు తమ ప్రభుత్వ హామీల అమలులో కొంత జాప్యం జరుగుతోందని వివరించారు.

రైతుల పట్ల ప్రజా ప్రభుత్వానికి అపారమైన ప్రేమ ఉందని, రైతులను భావోద్వేగంగా భావిస్తామని, ఏడాది కాలంలో రైతులకు చేసిన మేలులే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో %=ాఖీ% ఛైర్మెన్ సునీల్ కుమార్, అధ్యక్షులు లచ్చి రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, %ూాజం% చైర్మన్ డాక్టర్ దూదిపాల వెణుదర్ రెడ్డి,మాజి జడ్పీటిసి బుజ్జి లచ్చిరాం నాయక్,మాజి ఎంపీపీలు ముత్యాల సర్వయ్య, గోవింద్,బిక్కు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,%=ఞా% రమణా రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్,మాజి ఎంపీటీసీ ముత్యాల చంద్ర శేఖర్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు సాదిక్,మాజీ సర్పంచ్ రంగయ్య,గ్రామ నాయకులు బద్దెల సత్యనారాయణ, హన్మ నాయక్, బొమ్ము శ్రీను,సీత శ్రీను, గుణబోయిన బొజ్జయ్య, ముత్యాల పరమేష్, చిరబోయిన వెంకటయ్య, నడింపల్లి శ్రీను,చిరబోయినా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహీంద్రా ట్రాక్టర్స్‌తోనే రైతులకు అత్యుత్తమ సేవలు

**దేవరకొండ డిసెంబర్ 23 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు మహీంద్రా ట్రాక్టర్స్ సర్వీస్ సెంటర్ కొండమల్లేపల్లి ఆథరైజ్డ్ డీలర్, మెకానిక్ శేఖర్ యాదవ్ రైతులకు అత్యుత్తమ సేవలు అందించడంలో మహీంద్రా ట్రాక్టర్స్ మొదటి స్థానంలో నిలిచిందని మహీంద్రా ట్రాక్టర్స్ కొండమల్లేపల్లి సర్వీస్ సెంటర్ ఆథరైజ్డ్ డీలర్, మెకానిక్ ముడిగ శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్రా లక్ష్మీనరసింహ ట్రాక్టర్ మెకానికల్ వర్క్స్ అండ్ స్పేర్స్ సర్వీస్ సెంటర్‌లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మహీంద్రా ట్రాక్టర్స్ యజమానులు, మెకానిక్ లు, రైతులతో కలిసి కేక్ కట్ చేసి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఈనెల 23, 24న అన్ని సర్వీస్



సెంటర్లలో నిర్వహిస్తున్న కిసాన్ సేవ సర్వీస్ క్యాంప్ లో భాగంగా కొండమల్లేపల్లి సర్వీస్ సెంటర్ లో కూడా నిపుణులైన టెక్నీషియన్స్ ద్వారా అందిస్తున్న సేవలను రైతులు, ట్రాక్టర్ యజమానులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. రైతులకు ట్రాక్టర్స్ యజమానులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా సెంటర్లు పనిచేస్తాయన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా మహీంద్రా ట్రాక్టర్స్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే 40 లక్షలకు పైగా కష్టమర్లను సంతోష పరుస్తూ ముందుకు సాగుతున్న మహీంద్రా ట్రాక్టర్స్ యాజమాన్యానికి, విశేషంగా ఆదరిస్తున్న రైతులకు, ట్రాక్టర్స్ యజమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్ లు వెంకటయ్య, శేఖర్ రెడ్డి, రాజు, సైదులు, అంజి, నాగరాజు, రైతులు, ట్రాక్టర్స్ యజమానులు గణేష్ నాయక్, పాపా నాయక్, మోతిలాల్, కృష్ణయ్య, సత్యనారాయణ, పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 23 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని దేవరకొండ పట్టణ పరిధిలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన క్రిస్ మస్ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి దేవరకొండ నియోజక వర్గ క్రిస్టియన్ సోదర సోదరమణులకు అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ : తెలంగాణలో సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే బాలు నాయక్ చెప్పారు.

నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు. విద్య, వైద్యం విషయంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడి నిరుపేదలకు సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు.



సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా, విద్యార్థినీ విద్యార్థులను ఒక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు. నిరుపేద క్రిస్టియన్లకు డబుల్ బెడ్ రూం తో పాటు రాజకీయంలో సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు. నిరుపేద క్రిస్టియన్ల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి



నర్సింహా, RDO రమణా రెడ్డి, డీఎస్పీ గిరి బాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, తహశీల్దార్ కిరణ్ కుమార్, CI నరసింహులు, SIలు అజ్మీరా రమేష్ నాయక్,ఎంపిడిఒ లు డానియల్ ,పాస్టర్లు,దళిత క్రిస్టియన్ల నాయకులు ప్రభు, జాను , క్రిస్టియన్ కుటుంబ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలసి పనిచేస్తేనే ట్రాఫిక్ నియంత్రణ సాధ్యం : ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్

**మిర్యాలగూడ డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):**
మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో అధికంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యని నియంత్రించేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా పట్టణంలోని వ్యాపారస్తులకు, షాపింగ్ మాల్స్ కి, ప్రజలకు, ప్రయాణికులకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు మున్సిపల్ సిబ్బంది, పోలీస్ అధికారులు, ప్రజా ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు కలసి

పట్టణంలోని ఫ్లైఓవర్ నుంచి బస్టాండ్, డాక్టర్స్ కాలని, గణేష్ మార్కెట్, పెద్ద బజార్ గుండా రాజీవ్ చౌక్ మీదుగా తిరిగి బస్టాండ్ వరకు ట్రాఫిక్ నియంత్రణ అవగాహన ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో రోజు రోజుకు జనాభా, వ్యాపార సంస్థలు పెరుగుతున్నప్పటికి పెరుగుతున్న జనాభా ప్రకారం కావాల్సిన వసతులు మాత్రం గత 20 సంవత్సరాలుగా ఏమాత్రం మారలేదు అని అన్నారు మన మిర్యాలగూడ పట్టణంలో ఒకే ఒక్క ప్రధాన రహదారి ఉండటం మూలాన, వ్యాపార సంస్థలు అన్ని ఒకే రోడ్డుపై ఉండటం మూలాన రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య




అధికమవుతుంది అని అన్నారు గత వైఫల్యాల గురించి చర్చించుకోవడం మానేసి సమస్య పరిష్కారం కోసం మనం చేయాల్సిన కార్యాచరణ ఏంటి అని ఆలోచించి గత నెల రోజులుగా ప్రతీ రోజూ రోడ్డుపై ఉన్న వ్యాపారస్తులకు , ప్రజలకు తగు సూచనలు చేస్తూ పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు శ్రమిస్తూ ఉన్నారు. కేవలం ప్రజా ప్రతినిధులను, అధికారులను సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించడం, విమర్శించడం కాకుండా తమ వంతు బాధ్యతగా ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తూ పరిష్కారం వెతకాలి అని అన్నారు. అందరం బాధ్యతతో కలసి పనిచేస్తేనే ఈ సమస్యకి పూర్తి పరిష్కారం జరుగుతుంది అని అన్నారు ట్రాఫిక్ నియంత్రణ కోసం మేము చేస్తున్న ఈ కార్యక్రమాలు , మేము తీసుకుంటున్న ఈ నిర్ణయాలు వ్యాపారులను, ప్రజలను తాత్కాలికంగా కొంచెం ఇబ్బంది పెట్టినా.. దీని ఫలితం భవిష్యత్తులో తెలుస్తుంది అన్నారు ఇప్పుడు నన్ను విమర్శించినా పర్వాలేదు కానీ భవిష్యత్తులో నేను తీసుకున్న నిర్ణయాన్ని మీరే అభినందిస్తారు అని అన్నారు. ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారులు ప్రతిఒక్కరూ అధికారులకు సహకరించండి అందరం కలిసి ట్రాఫిక్ సమస్యని సునాయాసంగా పరిష్కరించగలం అనే సందేశాన్ని పంపేందుకే ఈ రోజు ఈ అవగాహన ర్యాలీ నిర్వహించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ విజయవంతం చేసిన పోలీస్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, సంఘాల నాయకులకు, రైస్ మిల్లర్స్ కి, డాక్టర్స్ యూనియన్ వారికి, ప్రజలకు, మరియు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## రైతే దేశానికి వెన్నెముక

**- మండల విద్యాధికారి గురువరావు**

**చౌటుప్పల్ డిసెంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందుగల శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ రైతుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా




రైతులను గౌరవిస్తూ రైతులకు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గురువారావు హాజరై మాట్లాడుతూ....రైతు దేశానికి వెన్నెముకని అన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు భోజ్యం లేదని తెలిపారు.అనంతరం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్ మాట్లాడుతూ.... అందరి ఆకలి తీర్చడం కోసం నిస్వార్థంగా వ్యవసాయం చేస్తున్న రైతులే నిజమైన హీరోలని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్చార్జ్ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపల్ శ్వేత, డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం..

**చౌటుప్పల్ డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):**
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా బూరుగు కృష్ణారెడ్డి




శ్రీనివాస్ చారి గోశిక కరుణాకర్ రాగిరి కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మనుధర్మ శాస్త్రం నుంచి పరిపాలించినటువంటి పరిపాలనను అంతం అందించే విధంగా బడుగు బలహీన వర్గాలు అందరికీ రాజకీయ ఫలాలను విద్యా వైద్యం అన్ని రంగాలలో అందే విధంగా మన భారత రాజ్యాంగాన్ని నిర్మించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా కించపరిచేటట్టు మాట్లాడడం అమానుశ్రమని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమిత్ షాపై సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బత్తుల దాసు బోయ యాదయ్య తూర్పునురి మల్లేశా భావనల పెల్లి స్వామి బాతరాజు దశరథ చికూరి ఈ దయ సప్పిడి శ్రీనివాసరెడ్డి తడక మోహన్ చింతకింది పాండు చిరంజీవి బత్తుల రమేష్ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తిగుల్లా శ్రీనివాస్ నరేష్ స్వామి ఆదిమూలం నందీశ్వర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలు

**-సైక్లింగ్ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు**

**-చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి.**

**చౌటుప్పల్ డిసెంబర్ 23 వార్త వేదిక సూర్య:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలను రంగారెడ్డి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఈ నెల 21న తుక్కుగూడలో 300 మంది సైక్లిస్టులతో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. విజేతగా నిలిచిన విద్యార్థులను చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి అభినందించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లారెడ్డి పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పోటీలలో విజేతలుగా నిలిచినవారు ఈ నెల 27, 28, 29 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలకు ఎంపిక అవతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ హేమలత రాజు గౌడ్, మౌంట్ ఎల్లి పబ్లిక్ స్కూల్, అంబిటస్ ది స్కూల్ చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిడి భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్స్ రాజు, భావన సుధాకర్, రంగారెడ్డి జిల్లా సైకిల్ అసోసియేషన్ సెక్రెటరీ రమేష్, ఆర్టీసీ బర్కత్ పుర డిపో మేనేజర్ మంజుల, వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు చిత్తరంజన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కువగా కొత్త ఓట్లు నమోదైన, తొలగించిన పోలింగ్ కేంద్రాలను ఈ.ఆర్.ఓలు పరిశీలించాలి

- మరణించిన వారి ఓట్లు తొలగించాలి
- ఎపిక్ కార్డులు పంపిణీ చేయాలి
- స్పెషల్ సమ్మరి రివిజన్ 2025పై సమీక్ష నిర్వహించిన రోల్ అబ్జర్వర్, బి సి వెల్ఫేర్ కమిషనర్ బి.బాల మాయ దేవి





**సూర్యాపేట డిసెంబర్23(వార్తవేదిక సూర్య):**
ఎక్కువగా ఓట్లు నమోదైనా పోలింగ్ కేంద్రాలు, ఎక్కువగా ఓట్లు తొలగించిన పోలింగ్ కేంద్రాలను ఈ ఆర్ ఓ లు పరిశీలించి ఎక్కువ నమోదు కావటానికి గల కారణాలు తెలుసుకోవాలని రోల్ అబ్జర్వర్, బి సి వెల్ఫేర్ కమిషనర్ బి బాల మాయ దేవి అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరము నందు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రోల్ అబ్జర్వర్, బి సి వెల్ఫేర్ కమిషనర్ బి బాల మాయ దేవి స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 పై జిల్లాలోని ఈ ఆర్ ఓ లతో, ఎ ఈ ఆర్ ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ మరణించిన వారి ఓట్లు మరణ ధ్రువీకరణ పత్రం ద్వారా గానీ వారి కుటుంబ సభ్యుల స్టేట్ మెంట్ తీసుకొని గాని తొలగించాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి ఎపిక్ కార్డులు పంపిణి చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.సూపర్ చెకింగ్ ఫారం లను త్వరగా పరిష్కరించాలని సూచించారు.ఓటర్ల జాబితాలో ఉన్న ఫొటోలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.

తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజవర్గాల పరిధిలో 1205 పోలింగ్ కేంద్రాలలో మహిళ ఓటర్లు 5,15,617 అలాగే పురుషుల ఓట్లు 4,92,446 ఉన్నాయని మొత్తం 10,08,120 ఓట్లు ఉన్నాయని వాటిలో వికలాంగుల ఓట్లు 18044 ఉన్నాయని, 18-19 సంవంత్సరాల వారివి 20,664 ఓట్లు ఉన్నాయని అలాగే 85 సంవత్సరాలు పై బడిన వారు 7357 మంది ఉన్నాయని తెలిపారు.జిల్లా లో 1205 బి యల్ ఓ లు, 121 సూపర్ వైజర్లు విధులు నిర్వహిస్తున్నారని లింగ నిష్పత్తి 1045 ఉన్నదని, అలాగే ఓటర్ జనాభా నిష్పత్తి 755 గా నమోదు అయినదాని తెలిపారు.

జిల్లాలో నవంబర్ 9,10,23 అలాగే 24 తేదీలలోలలో నాలుగు స్పెషల్ క్యాంపెనింగ్ డే లు నిర్వహిం చటం జరిగిందని వాటి ద్వారా ఫారం -6 లు 216,ఫారం -7 లు 43,ఫారం - 8 లు 129 మొత్తం 388 దరఖాస్తు లు వచ్చాయని వివరించారు.ఇప్పటి వరకు జిల్లాలో ఫారం -6, 7,8, 15,726 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో 12,916 ఆమోదం తెలపటం జరిగిందని అలాగే 2761 తిరస్కరించటం జరిగిందని , మిగిలిన 49 ధరఖాస్తులు విచారణలో ఉన్నాయని తెలిపారు.ఓటర్ల జాబితాపై పలు మార్లు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించమని,మరణించిన వారి ఓట్లు డెత్ సర్టిపికెట్ ద్వారా గాని కుటుంబ సభ్యుల అనుమతి తో గానీ తొలగిస్తామని,ఎక్కువ ఓట్లు నమోదైన అలాగే తొలగించిన పోలింగ్ కేంద్రాల ఓట్లను పరిశీలన చేస్తామని,

సూపర్ చెక్ ఫారం లు త్వరగా పరిష్కరిస్తామని, ఎపిక్ కార్డు లు జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి పంపిణి చేస్తామని రోల్ అబ్జర్వర్ కి కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్ డి ఓ లు వేణు మాధవ్, సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, వేణు తహసీల్దార్ లు, ఎలక్షన్ డి టి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

### విదేశాలలో స్థిరపడ్డా, హిందూ ధర్మం కోసం కృషి చేస్తున్న మా కుమారులు





**చౌటుప్పల్ డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో సోమవారం అన్న ప్రసాద వితరణనను మరియు సాయంత్రం అల్పాహారం గోశిక వెంకటేశం - గాయత్రి కుమారులు (గోశిక శరత్ - ప్రియాంక, దంపతులు కుమారులు గోశిక యశ్వంత్, రాకేష్, వినీత్, మనుమడు శ్రీహన్ యు ఎస్ ఏ అన్నప్రసాద వితరణ నిర్వహించినారు.

ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు అన్నప్రసాద వితరణ దాత గోశిక గాయత్రి - వెంకటేశం గారు మాట్లాడుతు మా కుమారులు అందరూ విదేశాలలో స్థిరపడ్డారు కానీ హిందూ ధర్మం కోసం హిందూ ఆచారాలు పాటిస్తూ ప్రతి సంవత్సరం అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేస్తున్నాం.

ఈ విశ్వంలో హిందూ ధర్మాన్ని మించిన ధర్మం మరొకటి లేదు భరత ఖండంలో భారతదేశంలో ఉన్న పార్టీలు హిందూ ధర్మాన్ని కాపాడి ఏ ఒక్కరూ నాకెందుకులే అనుకుంటే హిందూ ధర్మం కాపాడడం సాధ్యం కాదు ప్రజలు అందరు ఒకరికి ఒకరు హిందూ ధర్మాన్ని కాపాడాలని సంకల్పంతో ముందుకు తీసుకెళ్లి హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం అన్నారు

ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి మరియు గురు స్వాములు సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ బోరెం రాజశేఖర్ రెడ్డి కుంటల శశికాంత్ పల్సం రాజేష్ గౌడ్ కొలను స్వామిదాస్ పాశం కృష్ణ చోల్లేటి పాండు రంగచారి గంట నాగరాజు పాశం సాయికిరణ్ గుండెబోయిన అంజయ్య యాదవ్ పాలమాకుల అశోక్ బొడ్డు రాజేందర్ రెడ్డి అప్పాడు శ్రీనివాస్ తూర్పాటి వెంకటేష్ కోక్క సైదులు గౌడ్ బొబ్బిళ్ళ సామ్రాట్ ముదిరాజ్ బొంగు బాబు గౌడ్ ప్రసాదం అనిల్ చెరుకుపల్లి వేణుమాధవ్ రెడ్డి కౌశిక్ రెడ్డి సుక్క రాంచరణ్ తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.



## స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, గైడ్స్ పంపిణీ

**బోనకల్, డిసెంబర్23, వార్త వేదిక సూర్య:**
స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రావినూతల జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ గైడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బార్ అసోసియేషన్ అధ్య క్షుడు నేరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మానవతా మాట్లాడుతూ.. స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ప్యాడ్స్ ,గైడ్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసుకు, సెక్రటరీ చల్ల కోటయ్య లకు పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి



విలువలతో విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ డాక్టర్ చల్ల కోటయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఎంఇఓ పుల్లయ్య .రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు (ఎన్.వి.), జి .రవి, మహేష్, జ్యోతి, ప్రమీల, కుమారి, మంగతాయారు, లిడియా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**మిర్యాలగూడ డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ క్రైస్తవ సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ సోదరుల ఆరాధ్య దైవం క్రీస్తు జన్మదిన సందర్భంగా నిర్వహించుకునే క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తూ ప్రేమతో విందు ఏర్పాటు చేసి ప్రభువు ఆశీస్సులు మీ అందరికీ చేరేలా చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధైవజనులకు మిర్యాలగూడ నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము ...

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, డి ఎస్ పి , ఎం ఆర్ ఓ ఇతర అధికారులు, ధైవజనులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీలో భూ నిర్వాసితులకు పట్టాలు ఇస్తాం..

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చనగర్ లక్ష్మారెడ్డి

**మహేశ్వరం వార్త వేదిక సూర్య:**
మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం మీర్కన్పేట్ గ్రామంలో గ్రీన్ ఫార్మా సిటీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.

తుక్కుగూడ కార్యాలయంలో మీరా?న్ పేట రైతులతో కిచ్చెన్న భేటీ ఫార్మాసిటీలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఇవాళ కుందుకూరు మండలం మీరా?న్ పేట గ్రామానికి చెందిన దాదాపు 100 మంది రైతులు. కె.ఎల్.ఆర్ ను కలిశారు.

112 సర్వేనంబర్లో 844 ఎకరాల భూమిని టీజీఐఐసి తీసుకుని 86 ఎకరాలకు ఇంకా పరిహారం ఇవ్వలేదని బాధితులు వాపోయారు. దీనిపై కిచ్చెన్నగారు మాట్లాడుతూ. అసైన్డ్ భూములు కోల్పోయిన బడుగు, బలహీన వర్గాలకు ప్లాట్ల సర్టిఫికేట్లు, నష్టపరిహారం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు.

రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయ పరమైన ఇబ్బందులు లేకుండా కర్షకులందరికీ పరిహారం, ప్లాట్లు వీలైనంత త్వరగా ఇప్పిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, ఏనుగు జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, కంబాలపల్లి మధన్ పాల్ రెడ్డి, దేరంగుల నర్సింహా, బోడ బాల్ రాజ్, పీ.శంకర్, జంగయ్య, డి.విష్ణు సహా పలువురు కాంగ్రెస్, రైతు నాయకులు పాల్గొన్నారు.



## 'డాకు మహారాజ్'లో సరికొత్త బాలకృష్ణను చూస్తారు

### - చిత్ర దర్శక నిర్మాతలు



నందమూరి అభిమానులతో పాటు తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'డాకు మహారాజ్'. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథనాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ప్రచార చిత్రాలతో ఆ అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండ టంతో ప్రచార కార్యక్రమాలలో జోరు పెంచిన చిత్ర బృందం తాజాగా విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు బాబీ కొల్లి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "గత 20-30 ఏళ్ళలో బాలకృష్ణని చూడనంత కొత్తగా 'డాకు మహారాజ్'లో కనిపించబోతున్నారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది. బాలకృష్ణ కెరీర్ లో గుర్తుండిపోయే చిత్రాలలో ఒకటిగా 'డాకు మహారాజ్' నిలుస్తుంది. జనవరి 12న ప్రపంచం వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయబోతున్నాం. ప్రచార కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాం " అన్నారు.

## మ్యాక్స్‌తో మాట్లాడేటప్పుడు మ్యాగ్జిమమ్ సైలెన్స్ మైంటైన్ చేయాలి 'కిచ్చా' సుదీప్



కన్నడ స్టార్ 'కిచ్చా' సుదీప్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మ్యాక్స్'. వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మి శరత్ కుమార్, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన టాలీవుడ్ నటుడు సునీల్, 'అఖండ' ఫేమ్ శరత్ లోహితస్య కీలక పాత్రల్లో నటించారు. వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కోలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 27న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. 'మా పొలిటికల్ కెరీర్ కి ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్' అని వాయిస్ ఓవర్‌లో డైలాగ్ వస్తుండగా ట్రైలర్ మొదలైంది. 'అఖండ'తో పాటు తెలుగు సినిమాలు కొన్నిటిలో నటించిన శరత్ లోహితస్యను చూపించారు. ఆయన పొలిటికల్ లీడర్ క్యారెక్టర్ చేసినట్టు అర్థం అవుతోంది. ఆ తర్వాత సునీల్ క్యారెక్టర్ పరిచయం చేశారు. ఆయన బ్రూటల్ విలన్ రోల్ చేశారని అర్థం అవుతోంది. ఓ మనిషిని సునీల్ క్రూరంగా నరికినట్టు చూపించారు. ఆ తర్వాత తమ కూతురు మిస్సింగ్ అని ఓ తల్లి కన్నీరు పెట్టుకుంటుంది. బైకర్ గ్యాంగ్స్, విలన్స్, పోలీస్... ఒక టెన్షన్ వాతావరణం క్రియేట్ అయ్యింది. వరలక్ష్మి శరత్ కుమార్ పోలీస్ రోల్ చేశారు.



## ఘనంగా 'వారధి' ప్రీరిలీజ్

మరో యూత్ ఫుల్ థ్రిల్లర్ థియేటర్లలోకి రాబోతుంది. అనిల్ అర్కా, విహారికా చౌదరి జంటగా రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై, పెయ్యాల భారతి, ఎం.డి. యూనస్ నిర్మాతలుగా, శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ 'వారధి'. ఈ మూవీ ఈ నెల 27న థియేటర్‌లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తాజాగా ఈ మూవీ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ప్రీరిలీజ్ ఫంక్షన్ జరుపుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎర్రచీర మూవీ డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ... "ఇది యూత్ ను ఆకట్టుకునే రొమాన్స్ థ్రిల్లర్ లా ఉంది. కాన్సెప్ట్ బాగుంది. హిట్ కొట్టాడం ఖాయంగా కనిపిస్తోంది. డైరెక్టర్ కు, చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు." అని చెప్పారు.

ఈ సందర్భంగా దర్శకుడు శ్రీకృష్ణ మాట్లాడుతూ, "ఇది ఒక ఎమోషన్ డ్రామా. భార్య భర్త మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా భావోద్వేగంగా తతెరకెక్కించాము. కొత్త వాళ్ళతో చేసిన ఈ మూవీ చాలా ఫ్రెష్ గా ఉంటుంది. మన ఇంటి పక్కనే జరుగుతున్నట్టు అనిపిస్తుంది. చాలా నాచురల్ గా ఉంటుంది. ఈ నెల 27న విడులవుతున్న ఈ సినిమా అందరు చూడండి అని తెలిపారు.

## 'శంబాల' ఫస్ట్ లుక్



వర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ ప్రస్తుతం డిఫరెంట్ కథా చిత్రాలను చేస్తున్నారు. ప్రస్తుతం మేకర్లు అంతా ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. ఆ నూతన ప్రపంచంలోకి ఆడియెన్స్‌ను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా 'శంబాల' చిత్రాన్ని ఆది సాయి కుమార్ చేస్తున్నారు.

'ఏ' యాడ్ ఇన్ఫినిటిమ్ ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి ఖర్చులకు రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 23 ఆది సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా శంబాల ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు.

శంబాల చిత్రంలో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు.

ఈ చిత్రంలో ఆది సాయికుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటించనున్నారు. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక కీలక పాత్ర పోషిస్తుండగా.. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# స్పోర్ట్స్ | SPORTS



## విషమించిన వినోద్ కాంబ్లీ ఆరోగ్యం

టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యం మళ్లీ విషమించింది. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను శనివారం రాత్రి కుటుంబ సభ్యులు మళ్లీ ఆసుపత్రిలో చేర్పించారు. థానేలోని అకృతి ఆసుపత్రిలో చేరిన వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం కఠినంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే తన చిన్ననాటి సచిన్ టెండూల్కర్‌ను కలుసుకున్న 52 ఏళ్ల వినోద్ కాంబ్లీ.. అతని అపార్థం చేసుకున్నానని మీడియాకు తెలిపారు. తమ కోచ్ రమాకాంత్ అచ్రేకర్ మెమోరియల్ కార్యక్రమంలో సచిన్‌ను కాంబ్లీ కలుసు కున్నారు. ఈ ఈవెంట్‌లో కాంబ్లీ వీల్‌చైర్‌లో కనిపించడంతో అభిమానులు, సహచర ఆటగాళ్లు ఆందోళనకు గురయ్యారు. కాంబ్లీ తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం ఇదే తొలి సారి కాదు. గతంలో ఆయన అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. కానీ ఈసారి ఆయనకు ఆర్థిక సాయం చేసేందుకు 1983 వరల్డ్ కప్ జట్టు సభ్యులు ముందుకు వచ్చారు. అయితే ఇందుకు వారు ఓ కండిషన్ పెట్టారు. తాగుడు మానేసి రిహాబిలిటేషన్ సెంటర్‌కు వెళ్తానంటేనే సాయం చేస్తామని చెప్పారు. అందుకు కాంబ్లీ అంగీకరించాడు. తనకు వచ్చే పెన్షన్‌తో కాలం వెల్లదీస్తున్నానని, తన కుటుంబ సభ్యులు ఎంతో చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అజయ్ జడేజా తనకు మంచి మిత్రుడని, ఇటీవల తనకు చూడడానికి కూడా వచ్చాడని, 'కమాన్ గెటప్' అంటూ తనను ఉత్సాహపరిచాడని కాంబ్లీ గుర్తుచేసుకున్నారు. ఆలస్యంగానైనా చాలా మంది ఇప్పుడు తనను చూడడానికి వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. బీసీసీఐ కూడా తనకు అండగా నిలుస్తుందని , అబెయ్ కురువిల్ల (మాజీ



ఇండియన్ పేసర్) కూడా బీసీసీఐతో ఉన్నారని, తనతోనూ, తన భార్యతోనూ ఆయన ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారని కాంబ్లీ చెప్పుకొచ్చారు. సచిన్ తనకు ఎప్పుడూ ఏమీ చేయలేదని అపార్థం చేసుకున్నానని చెప్పారు. గతంలో తనకు జరిగిన రెండు సర్జరీలకు సచినే సాయం చేశాడనే విషయం తర్వాత తెలిసిందన్నారు. తమ స్నేహం ఎప్పటిలాగే ఉందని చెప్పుకొచ్చారు.



## అద్భుతమైన ఫామ్‌లో బుమ్రా

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు అందరి వాదనలు తప్పని టీమిండియా నిరూపించి సిరీస్‌ను 1-1తో సమంగా ఉంచుకుంది. ఈ సిరీస్‌లో మూడు టెస్టు మ్యాచ్‌లు పూర్త యినా ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు ఆధిక్యం సాధించలేక పోయింది. దీనికి అతిపెద్ద కారణం టీమ్ ఇండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా. అతను ఆస్ట్రేలియాను దాదాపు ఒంటరిగా ఎదుర్కొన్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు అతను మెల్‌బోర్న్‌లో జరిగే నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో తన పాత రికార్డును మార్చగలడు. ఒక సంవత్సరంలో 80 వికెట్లకు పైగా తీసిన రికార్డ్ బుమ్రా ఖాతాలో చేరింది. బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. టెస్టు సిరీస్ గమనాన్ని నిర్ణయించడంలో ఈ మ్యాచ్ కీలక పాత్ర పోషిస్తుంది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో వైట్‌వాష్‌కు గురైన అవమానాన్ని ఎదుర్కొని ఈ టూర్‌కు వచ్చిన టీమిండియా ఇప్పటివరకు ఊహించిన దానికంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇందులో హీరోగా బుమ్రా నిలిచాడు. బుమ్రా విధ్వంసక బౌలింగ్‌తో సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లోనే ఆధిక్యం సాధించి ఆస్ట్రేలియాకు షాకిచ్చాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా బలమైన పునరాగమనం చేసినా ప్రస్తుతం సిరీస్ సమమైంది. మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా కనీసం 3 వికెట్లు తీస్తే, తొలిసారిగా ఏడాదిలో 80 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది మొత్తం మూడు ఫార్మాట్లలో కలిపి 32 ఇన్నింగ్స్‌ల్లో బుమ్రా మొత్తం 77 వికెట్లు తీశాడు. అంతకుముందు 2018లో, అతను 39 ఇన్నింగ్స్‌లలో 78 వికెట్లు తీసుకున్నాడు. ఇది ఇప్పటి వరకు అతని అత్యుత్తమ ప్రదర్శనగా మారింది.

### టీమిండియాకు ఎంపికైన

## తనుష్ కోటియన్



ముంబై ఆల్‌రౌండర్ తనుష్ కోటియన్ టీమిండియాకు ఎంపికయ్యాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూడు టెస్ట్‌లు ముగియగా ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. మూడో టెస్ట్ వర్షం కారణంగా డ్రా అయింది. మూడో టెస్ట్ అనంతరం టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. రిటైర్మెంట్ ప్రకటించిన మరుసటి రోజు అశ్విన్ స్వదేశం వచ్చాడు. దాంతో అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ అయిన తనుష్ కోటియన్‌ను చివరి రెండు టెస్ట్‌లకు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్ట్‌తో పాటు జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా జరిగే చివరి టెస్ట్‌కు తనుష్ కోటియన్ భారత జట్టుకు అందుబాటులో ఉండ నున్నాడు. ఆఫ్ స్పిన్నర్ అయిన 26 ఏళ్ల తనుష్ కోటియన్ ముంబై తరపున దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. ప్రతిష్టాత్మక వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై తరపున తనుష్ కోటియన్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. 10 ఓవర్లు బౌలింగ్ చేసి 38 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అశ్విన్ తరహాలో ఆఫ్ స్పిన్ వేయడంతో పాటు లోయరార్డర్‌లో బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉండటం తనుష్ కోటియన్‌కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం ఆసీస్ పర్యటనలో ఉన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో కూడిన స్పిన్ విభాగంలో తనుష్ కోటియన్ భాగం కానున్నాడు. ఇప్పటి వరకు 33 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన తనుష్ కోటియన్ 101 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. బ్యాటర్‌గా రెండు శతకాలతో పాటు 13 హాఫ్ సెంచరీలతో 1525 పరుగులు చేశాడు. గత ఐపీఎల్ 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన తనుష్ కోటియన్.. ఈ సీజన్‌లో మాత్రం అన్‌సోల్డ్‌గా నిలిచాడు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**